హక్కు మాత్రమే కాదు.. బాధ్యత కూడా..

గ్రూప్-డి, ఎస్ఐ పరీక్షల ప్రత్యేకం

పాలిటీ

పౌరసత్వం

- ప్రాచీన గ్రీకు రాజ్యాల్లో పౌరసత్వ భావన మొదటిసారి ఆవిర్భవించిందని పేర్కొనవచ్చు.
- దేశంలోని ప్రజలను పౌరులు, విదేశీయులుగా వర్గీకరించవచ్చు. పౌరులకు అన్ని రకాల పౌర, రాజకీయ హక్కులుంటాయి.
- విదేశీయులను స్నేహపూర్వక విదేశీయులు, శత్రుత్వ విదేశీయులుగా విభజించవచ్చు. మొదటివారు ఇండియాతో సుహృద్భావ సంబంధాలు కలిగి ఉండగా, రెండో వారితో అలాంటి సంబంధాలుండవు. కాబట్టి శత్రుత్వ విదేశీయులకు అక్రమ అరెస్ట్‌లు, నిర్బంధం నుంచి రక్షణ పొందే హక్కు ఉండదు.

రాజ్యాంగం ప్రకారం భారత పౌరులకు మాత్రమే కల్పించిన హక్కులు

- ఆర్టికల్ 15 ప్రకారం కుల, మత, జాతి, లింగ, జన్మస్థల (5) ప్రాతిపదికలపై వివక్ష చూపించరాదు
- ఆర్టికల్ 16 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో సమానావకాశాలు పొందే హక్కు
- ఆర్టికల్ 19 ప్రకారం వాక్, భావ ప్రకటన, సంచార, స్థిర నివాస, సంఘాలు ఏర్పరచుకొనే, సమావేశాలు ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛ హక్కులు
- ఆర్టికల్ 29, 30 ప్రకారం సాంస్కృతిక, విద్యాహక్కులు
- శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేసే హక్కు
- ఎన్నికల్లో ఓటు వేసే హక్కు
- రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, సుప్రీంకోర్టు-హైకోర్టు న్యాయమూర్తులు, రాష్ట్ర గవర్నర్ వంటి ప్రజా సంబంధమైన పదవులకు అర్హత కలిగి ఉండటం

విదేశీయులకు భారత పౌరులతో సమానంగా కల్పించే ప్రాథమిక హక్కులు

- ఆర్టికల్ 14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానులు
- ఆర్టికల్ 20 ప్రకారం అక్రమంగా విధించే శిక్షలకు వ్యతిరేకంగా రక్షణ పొందే హక్కు
- ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు
- ఆర్టికల్ 22 ప్రకారం అక్రమ అరెస్ట్‌ల నుంచి రక్షణ పొందే హక్కు
- ఆర్టికల్ 23 ప్రకారం పీడనాన్ని నిరోధించే హక్కు
- ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛ హక్కు

రాజ్యాంగం-పౌరసత్వం ప్రకరణలు

- రాజ్యాంగంలోని 2వ భాగంలో 5 నుంచి 11 వరకు ఉన్న ఆర్టికల్స్ పౌరసత్వం గురించి వివరిస్తాయి. పౌరసత్వానికి సంబంధించి ఎలాంటి శాశ్వత, వివరణాత్మక నిబంధనలు ఈ భాగంలో లేవు.
- రాజ్యాంగ అమలు సమయానికి ఉన్న పౌరులను మాత్రమే ఈ భాగం గుర్తిస్తుంది. అంటే పౌరసత్వాన్ని పొందే పద్ధతులు, రద్దు చేసే పద్ధతుల గురించి ఈ భాగం వివరించదు.

1. ఆర్టికల్ 5 - దేశంలో శాశ్వత నివాసం కలిగి ఉండి, మూడు అంశాల్లో ఒకదాన్ని కలిగి ఉండాలి
   (ఎ) ఆ వ్యక్తి భారతదేశంలో జన్మించాలి
   (బి) ఆ వ్యక్తి తల్లిదండ్రుల్లో ఎవరైనా ఒకరు భారతదేశంలో జన్మించాలి (లేదా)
   (సి) భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చే ముందు నాటికి కనీసం '5' సంవత్సరాలు భారతదేశంలో నివసించి ఉండాలి
2. ఆర్టికల్ 6 - పాకిస్థాన్ నుంచి భారతదేశానికి వలస వచ్చిన వ్యక్తికి భారత పౌరుడు కావడానికి కావాల్సిన అర్హతలు కింది విధంగా ఉండాలి
   (ఎ) 1935 భారత ప్రభుత్వ చట్టంలో చెప్పిన విధంగా వ్యక్తి లేదా వ్యక్తి తల్లిదండ్రుల్లో ఎవరైనా ఒకరు లేదా మాతాపితామహుల్లో (గ్రాండ్ పేరెంట్స్) ఎవరైనా ఒకరు భారత్‌లో జన్మించి ఉండాలి. దీనితో పాటు కింది రెండు షరతులను కూడా పాటించాలి.
   (బి) (1)ఒకవేళ ఆ వ్యక్తి 1948, జూలై 19 కంటే ముందుగానే భారత్‌కు వలసవస్తే అతడు వలస వచ్చిన సమయం నుంచి భారత భూభాగంలో సాధారణ నివాసం పొంది ఉండాలి
   (2) ఒకవేళ ఆ వ్యక్తి 1948, జూలై 19న లేదా ఆ తర్వాత భారత్‌కు వలస వస్తే, తాను సమర్పించిన ఒక దరఖాస్తు ఆధారంగా, భారత ప్రభుత్వం నియమించిన అధికారి ద్వారా భారత పౌరుడిగా రిజిస్టర్ అయి ఉండాలి.
3. ఆర్టికల్ 7 - ఒక వ్యక్తి 1947, మార్చి 1 తర్వాత పాకిస్థాన్‌కు వలసవెళ్లి తర్వాత భారత్‌లో స్థిరనివాసం కోసం తిరిగివచ్చినప్పుడు అతడు భారత పౌరసత్వం పొందాలంటే దాని రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తుకు ముందు కనీసం 6 నెలలు భారత్‌లో నివాసం పొంది ఉండాలి
4. ఆర్టికల్ 8 - ఈ ప్రకరణ విదేశాల్లో నివసిస్తున్న భారత సంతతికి చెందిన వ్యక్తులు భారత పౌరసత్వాన్ని పొందడానికి ఉద్దేశించింది. దీని ప్రకారం ఒక వ్యక్తి గానీ లేదా అతని తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరు లేదా మాతా పితామహుల్లో ఎవరో ఒకరు అవిభాజ్య భారత్‌లో జన్మిస్తే ఆ వ్యక్తి ప్రస్తుతం తాను నివసిస్తున్న దేశంలో ఉన్న భారత రాయబార ప్రతినిధి ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొంటే అతడికి భారత పౌరసత్వం లభిస్తుంది
5. ఆర్టికల్ 9 - ఏ వ్యక్తి అయిన స్వచ్ఛందంగా విదేశీ పౌరసత్వాన్ని పొందితే ఆ వ్యక్తి సహజంగానే భారతదేశ పౌరసత్వాన్ని కోల్పోతారు
6. ఆర్టికల్ 10 - భారత పౌరసత్వం కలిగిన వ్యక్తి పార్లమెంట్ చేసే శాసన నిబంధనలకు లోబడి భారత పౌరుడిగా కొనసాగాలి
7. ఆర్టికల్ 11 - పౌరసత్వం కల్పించే, రద్దు చేసే, పౌరసత్వానికి సంబంధించి ఇతర అంశాలపై చట్టాలు చేసే అధికారం పార్లమెంటుకు ఉంటుంది
- రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తరువాత పార్లమెంటు 1955లో పౌరసత్వ చట్టాన్ని రూపొందించింది
- ఈ పౌరసత్వ చట్టం-1955ను ఇప్పటి వరకు 1957, 1960, 1985, 1986, 1992, 2003, 2005, 2015, 2019 లో పలుమార్లు సవరించారు
- పౌరసత్వ చట్టం -1955 కామన్‌వెల్త్ పౌరసత్వాన్ని కల్పించింది. కానీ పౌరసత్వ చట్ట సవరణ-2003 దీన్ని రద్దు చేసింది

పౌరసత్వం ఆర్జించే పద్ధతులు

- 1955లో చేసిన పౌరసత్వ చట్టం ప్రకారం 5 రకాల పద్ధతుల ద్వారా పౌరసత్వాన్ని పొందవచ్చు
  1. పుట్టుక ద్వారా పౌరసత్వం
  2. వారసత్వం ద్వారా పౌరసత్వం
  3. రిజిస్ట్రేషన్ ద్వారా పౌరసత్వం
  4. సహజీకృత పద్ధతి ద్వారా పౌరసత్వం
  5. భూభాగ విలీనం ద్వారా పౌరసత్వం
  6. అసోం ఒప్పందం ఆధారిత పౌరసత్వం

1. పుట్టుక ద్వారా పౌరసత్వం

- జస్ సోలీ అనే పదానికి లాటిన్‌లో రైట్ ఆఫ్ ది సాయిల్ (ల్యాండ్) లేదా బర్త్ రైట్ సిటిజన్‌షిప్ అని అర్థం
- 1950, జనవరి 26 నుంచి 1987, జూలై 1కు ముందు వరకు భారతదేశంలో పుట్టిన ప్రతివ్యక్తి భారతీయ పౌరుడు అవుతాడు
- 1987, జూలై 1 తరువాత దేశంలో పుట్టిన వారు ఎవరైనా భారత పౌరసత్వాన్ని కోరుకుంటే ఆ వ్యక్తి జన్మించిన సమయానికే తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరు భారతీయ పౌరసత్వాన్ని కలిగి ఉండాలి
- 2004, డిసెంబర్ 3 ఆ తరువాత కాని భారత దేశంలో పుట్టిన వారు భారత పౌరసత్వాన్ని కోరుకుంటే ఆ వ్యక్తి జన్మించిన సమయానికే తన తల్లిదండ్రులు ఇద్దరు లేదా ఎవరో ఒకరు భారత పౌరుడై ఉండాలి, మరొకరు అక్రమ వలసదారుడు అయి ఉండకూడదు.
- దేశంలో పని చేస్తున్న విదేశీ రాయబారుల పిల్లలకు ఈ విధానం ద్వారా పౌరసత్వం లభించదు.
- భారత్‌లో పుట్టుక ద్వారా పౌరసత్వం పొందిన వ్యక్తులతో పాటు, సహజీకృత పద్ధతి ద్వారా పౌరసత్వం పొందిన వ్యక్తులు కూడా రాష్ట్రపతి పదవి పొందడానికి అర్హులు కానీ అమెరికాలో కేవలం పుట్టుక ద్వారా పౌరసత్వం పొందిన వ్యక్తులు మాత్రమే అమెరికా రాష్ట్రపతి పదవికి అర్హులు

2. వారసత్వం ద్వారా పౌరసత్వం

- దీన్ని లాటిన్ భాషలో Jus Sanguinis (right of blood) అంటారు
- 1950, జనవరి 26 నుంచి 1992 డిసెంబర్ 10వ తేదీ లోపు ఎవరైనా దేశానికి బయట జన్మించినప్పుడు, ఆ వ్యక్తి జన్మించే సమయానికి తన తండ్రి భారత పౌరుడైతే అతనికి భారత పౌరసత్వం వస్తుంది
- 1992, డిసెంబర్ 10 తరువాత విదేశాల్లో జన్మించిన వ్యక్తికి భారత పౌరసత్వం కావాలంటే, ఆ వ్యక్తి జన్మించిన సమయానికి అతని తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరు భారతదేశ పౌరసత్వాన్ని కలిగి ఉండాలి
- 2004, డిసెంబర్ 3 తరువాత భారత పౌరసత్వం ఉన్న తల్లిదండ్రులను కలిగి, విదేశాల్లో జన్మించిన వ్యక్తికి భారత పౌరసత్వం కావాలంటే అతను జన్మించిన నాటి నుంచి ఒక సంవత్సరం లోపు భారత కాన్సులేట్ వద్ద రిజిస్టర్ చేయించాలి. ఒక వేళ సంవత్సరం తర్వాత రిజిస్టర్ చేయించాలనుకుంటే భారత ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి.
- ఈ విధంగా ఒక మైనర్ బాలుడి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన దరఖాస్తు పత్రాలను భారత కాన్సులేట్ వద్ద సమర్పించేటప్పుడు వీటితో పాటు మైనర్ బాలుడు ఏ ఇతర దేశానికి చెందిన పాస్‌పోర్ట్ కలిగి లేడు అని చెప్పే ఒక అండర్‌టేకింగ్‌ను కూడా రాసి సమర్పించాలి.
- వారసత్వం ద్వారా భారత పౌరసత్వం పొందిన మైనర్ బాలుడు విదేశీ పౌరసత్వం కలిగి ఉంటే అతడు 6 నెలల్లోపు తన విదేశీ పౌరసత్వాన్ని లేదా జీతీయతను వదులుకోవాలి, లేదంటే అతడు తన భారత పౌరసత్వాన్ని కోల్పోవలసి వస్తుంది.

3. రిజిస్ట్రేషన్ ద్వారా పౌరసత్వం

- భారత ప్రభుత్వం కింది వర్గాల్లో ఏదో వర్గానికి చెందిన వారికి రిజిస్ట్రేషన్ ద్వారా పౌరసత్వం అందించవచ్చు. రిజిస్ట్రేషన్ ద్వారా భారత పౌరసత్వం పొందాలనుకున్న వ్యక్తి భారత్‌కు అక్రమ వలసదారుడు అయి ఉండకూడదు.
- భారత సంతతికి చెందిన వ్యక్తి అయి ఉండి, రిజిస్ట్రేషన్ కంటే ముందు భారతదేశంలో 7 సంవత్సరాలు సాధారణ నివాసం పొంది ఉండాలి.
- భారత పౌరుడిని వివాహం చేసుకొని, రిజిస్ట్రేషన్ కంటే ముందు దేశంలో 7 సంవత్సరాలు సాధారణ నివాసం పొంది ఉండాలి
- భారత పౌరుల మైనర్ పిల్లలు లేదా భారత పౌరులుగా రిజిస్టర్ అయిన తల్లిదండ్రులను కలిగి, పూర్తి వయస్సు, సమర్థత గల వ్యక్తులు
- పూర్తి వయస్సు, సమర్థత గల వ్యక్తిగాని లేదా అతని తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరు గాని ఇంత కుముందు భారతపౌరుడు అయి ఉండి, తాను దరఖాస్తు చేసుకునే సమయానికి ముందు 12 నెలలు భారత్‌లో సాధారణ నివాసం పొంది ఉన్న వ్యక్తి
- పూర్తి వయస్సు, సమర్థత కలిగి, 5 సంవత్సరాలుగా ఓవర్‌సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియాగా రిజిస్టర్ అయి ఉండి, తన దరఖాస్తుకు ముందే 12 నెలలు భారత్‌లో సాధారణ నివాసం కలిగిన వ్యక్తి అయి ఉండాలి
- పైన పేర్కొన్న వ్యక్తులు తాము భారత పౌరులుగా రిజిస్టర్ అవ్వకముందే పౌరసత్వం కోసం విధేయత ప్రమాణ పత్రాన్ని కూడా ఇవ్వాలి.

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..

మీకు తెలుసా?

ఎస్ఆర్ హసీ కమిటీ

- 2010లో పట్టణ ప్రాంత నిరుపేద కుటుంబాలను గుర్తించడానికి నూతన ప్రాతిపదికన అందించడానికి ఈ కమిటీని ఏర్పాటు చేశారు.
- ఈ కమిటీ మూడు స్టెప్‌ల విధానం సిఫారసు చేసింది.

1. ఆటోమేటిక్ ఎక్స్‌క్లూజన్ ద్వారా దారిద్ర్య రేఖ దిగువ కుటుంబాల నుంచి మినహాయించాలి.
- రిఫ్రిజిరేటర్, రెండు చక్రాల వాహనం, టెలిఫోన్ సదుపాయం, వాషింగ్ మిషన్ అనే నాలుగింటిలో ఏమేని మూడు కలిగి ఉన్న ఆ కుటుంబాల్లో పేదరికంలో లేదని భావించాలి.
- నాలుగు చక్రాల వాహనం, ఏసీ, ఇంటర్నెట్ సౌకర్యాలతో గల కంప్యూటర్ లేదా ల్యాప్‌టాప్... ఈ మూడు వస్తువుల్లో ఏదైనా ఒక వస్తువు గల కుటుంబాన్ని పేదరికంలో లేదని భావించాలి.
- నాలుగు లేదా అంతకుమించి గదులున్న గృహం ఉన్న కుటుంబాలు

2. ఆటోమేటిక్ ఇన్‌క్లూజన్ ద్వారా దారిద్ర్య రేఖ దిగువ కుటుంబాలుగా పరిగణించాలి.
- గృహాలు లేని కుటుంబాలు, సాంఘిక వృత్తి పరమైన పేదరిక సమస్యలను ఎదుర్కొనే వారిని బీపీఎల్‌లో చేర్చాలి.
- ఒక కుటుంబంలో సభ్యులు యాచక వృత్తిలో గాని, రాళ్ల కొట్టుకునే వృత్తిలోగాని, వీధులు ఊడ్చే వృత్తిలోగాని, పారిశుద్ధ్య కార్మికులు గాని ఉంటే ఆ కుటుంబాన్ని బీపీఎల్ కుటుంబంలో చేర్చాలి.

3. పేదరికానికి సంబంధించిన ఇతర అంశాలు పరిగణించి బీపీఎల్ కుటుంబాలుగా నిర్ణయించాలి.

విద్య, ఉద్యోగ సమాచారం

ఎన్‌డీఏ&ఎన్‌ఏ

నేషనల్ డిఫెన్స్ అకాడమీ అండ్ నేవల్ అకాడమీ (ఎన్‌డీఏ&ఎన్‌ఏ-II)- 2025 నోటిఫికేషన్‌ను యూపీఎస్సీ విడుదల చేసింది.

- **మొత్తం ఖాళీలు:** 406 ఎన్‌డీఏ&ఎన్‌ఏ (II)-2025
- **ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ వింగ్స్‌లో ఖాళీలు** ఉన్నాయి. వీటిలో ఫ్లయింగ్, గ్రౌండ్ డ్యూటీ, నేవల్ అకాడమీలో ఖాళీలు ఉన్నాయి.
- **అర్హతలు:** ఇంటర్ (మ్యాథ్స్, ఫిజిక్స్)తో పాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 17
- **వెబ్‌సైట్:** https://upsconline.nic.in

సీఎంఎస్ఎస్‌లో...

న్యూఢిల్లీలోని సెంట్రల్ మెడికల్ సర్వీసెస్ సొసైటీ (సీఎంఎస్ఎస్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 4
- **పోస్టులు:** జాయింట్ డైరెక్టర్/ జనరల్ మేనేజర్
- **విభాగాలు:** అడ్మినిస్ట్రేషన్, ఫైనాన్స్, ప్రొక్యూర్‌మెంట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 17
- **వెబ్‌సైట్:** www.cmss.gov.in

ఐఐఎంలో..

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 4
- **పోస్టులు:** రీసెర్చ్ అసోసియేట్
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జూన్ 12
- **వెబ్‌సైట్:** https://www.iimv.ac.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- **పోటీ పరీక్షలు: కరెంట్ అఫైర్స్, సోషల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.**

బ్యాడ్ ల్యాండ్ (ఉల్ఖాత భూమి) అని ఏ పీఠభూమిని పిలుస్తారు?

పోటీపరీక్షల ప్రత్యేకం

జాగ్రఫీ

1. **భూ ప్రావారం ఏ స్థితిలో ఉంటుంది?**
   1) ద్రవ స్థితి 2) ఘన స్థితి
   3) కొల్లాయిడ్ స్థితి 4) వాయు స్థితి
2. **1977లో సంభవించిన ఉప్పెన వల్ల అధిక నష్టం కలగడానికి గల కారణం?**
   1) ముందస్తు హెచ్చరిక వ్యవస్థ లేకపోవడం
   2) భయంకర తుఫాన్
   3) అధిక వర్షపాతం
   4) ప్రభుత్వ వైఫల్యం
3. **భూకంపం సమయంలో P, S తరంగాలు రెండింటికి ఛాయా మండలంగా ఉండే ప్రాంతం?**
   1) భూకంప కేంద్రం నుంచి 105^0 - 150^0 మధ్య ప్రాంతం
   2) భూకంప కేంద్రం నుంచి 90^0 -180^0 మధ్య ప్రాంతం
   3) భూకంప కేంద్రం నుంచి 165^0 - 220^0 మధ్య ప్రాంతం
   4) భూకంప కేంద్రం నుంచి 35^0 - 75^0 మధ్య ప్రాంతం
4. **ఖనిజాలు, వాటి పారిశ్రామిక వినియోగాలతో జతపర్చండి?**

1. బాక్సైట్	ఎ. ఎలక్ట్రానిక్స్
2. మాంగనీస్	బి. పెట్రోలియం
3. కాపర్	సి. అల్యూమినియం
4. యురేనియం	డి. విద్యుత్
	ఇ. ఇనుము

   1) 1-డి, 2-ఎ, 3-సి, 4-ఇ
   2) 1-డి, 2-బి, 3-ఇ, 4-సి
   3) 1-సి, 2-ఇ, 3-ఎ, 4-డి
   4) 1-ఇ, 2-సి, 3-ఎ, 4-డి
5. **కింది వాటిలో సరైన జతకానిది?**

కనుమ	రాష్ట్రం/ కేంద్రపాలిత ప్రాంతం
1) లనక్ లా-	లడఖ్
2) బొమ్‌డిలా-	సిక్కిం
3) మానా పాస్-	ఉత్తరాఖండ్
4) షిప్కిలా-	హిమాచల్‌ప్రదేశ్

6. **కరేవాస్ మృత్తికలు వేటి సాగుకు ఉపయోగం?**
   1) నిమ్మ సంబంధమైన పండ్లకు
   2) పూల సాగుకు
   3) ఆహారధాన్యం సాగుకు
   4) కుంకుమ పువ్వు
7. **మధ్యధరా భూములను ఇలా కూడా పిలుస్తారు?**
   1) అర్ధ్ర భూములు
   2) పొడి తృణ భూములు
   3) సతతహరిత భూములు
   4) దిమ్మరు భూములు
8. **భారతదేశం, పాకిస్థాన్ మధ్యల గల సరిహద్దుకు ఉదాహరణ?**
   1) ఉపరిన్యస్త సరిహద్దు
   2) ఉత్తరవర్తి సరిహద్దు
   3) పూర్వవర్తి సరిహద్దు
   4) పరిశిష్ట సరిహద్దు
9. **కారకోరం శ్రేణి ఏ దేశ సరిహద్దులకు విస్తరించాయి?**
   1) ఇండియా, నేపాల్, చైనా
   2) పాకిస్థాన్, తజకిస్థాన్, ఇండియా
   3) ఇండియా, అఫ్గానిస్థాన్, పాకిస్థాన్
   4) భూటాన్, నేపాల్, చైనా
10. **ప్రపంచ విపత్తులో ఎంత శాతం భూకంపాలు, సునామీలు సంభవిస్తున్నాయి?**
    1) 6 2) 7 3) 8 4) 9

11. **జతపర్చండి?**

1. బాబర్ నేలలు	ఎ. శివాలిక్ కొండల పొడవుగా గులకరాళ్లలో ఏర్పడిన మైదాన ప్రాంతాలు
2. టెరాయ్ నేలలు	బి. నదీ వరద మైదానాలకు దూరంగా పాత ఒండ్రు మట్టి
3. భంగర్ నేలలు	సి. బాబర్‌కు దక్షిణంగా ఉండే చిత్తడి నేలల ప్రాంతం
4. ఖాదర్ నేలలు	డి. నదీ తీరానికి దగ్గరలో ఉన్న వరద మైదానాలు

   1) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి 2) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
   3) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి 4) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
12. **బ్యాడ్ ల్యాండ్ (ఉల్ఖాత భూమి) అని ఏ పీఠభూమిని పిలుస్తారు?**
    1) దక్కన్ పీఠభూమి
    2) బుందేల్‌ఖండ్ పీఠభూమి
    3) మాల్వా పీఠభూమి
    4) ఛుహేల్‌ఖండ్ పీఠభూమి
13. **ప్రతిపాదన (ఏ): దక్కన్ పీఠభూమి మధ్య భాగంలో వర్షపాతం తక్కువ**
    కారణం (ఆర్): పర్వతానికి పవనాభిముఖ దిశలో వర్షపాతం ఎక్కువ
    1) ఏ, ఆర్ ఒప్పు. ఏ కు ఆర్ సరైన వివరణ
    2) ఏ, ఆర్ ఒప్పు. ఏ కు ఆర్ సరైన వివరణ కాదు
    3) ఏ ఒప్పు, ఆర్ తప్పు
    4) ఏ తప్పు, ఆర్ ఒప్పు
14. **దేశంలో వర్షాభావ కరువుకు గల కారణాలకు సంబంధించి సరైనవి?**
    ఎ. దేశ వ్యాప్తంగా అల్పపీడనాలు లేకపోవడం వల్ల బలహీన రుతుపవనాలు, సగటు కంటే తక్కువ వర్షపాతం
    బి. రుతుపవనాలు ఆలస్యం కావడం కావడం
    సి. రుతుపవనాల్లో దీర్ఘకాలిక అంతరాయాలు చోటు చేసుకోవడం
    1) ఎ, బి 2) బి, సి
    3) ఎ, సి 4) పైవన్నీ సరైనవే
15. **కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
    ఎ. కశ్మీర్ లోయ హిమాద్రి, పీర్‌పంజల్ శ్రేణులకు మధ్య జమ్ము కశ్మీర్‌లో ఉంది
    బి. ఈ కశ్మీర్ లోయ గుండా జీలం నది ప్రవహిస్తుంది
    సి. ఇక్కడే ఊలార్, దాల్ సరస్సులు ఉన్నాయి
    డి. ఈ లోయలో ప్రముఖ పట్టణం శ్రీనగర్ ఉంది
    1) ఎ, బి, సి 2) బి, సి, డి
    3) ఎ, సి, డి 4) పైవన్నీ సరైనవే
16. **శివాలిక్ శ్రేణులను వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో పిలుస్తారు. వీటిలో సరైనది కానిది?**
    1) అసోం- కచార్ కొండలు
    2) పశ్చిమ బెంగాల్- డ్వార్ఫ్ కొండలు
    3) నేపాల్- ఛూరియా కొండలు
    4) అరుణాచల్‌ప్రదేశ్- దుద్వా కొండలు
17. **హిమాచల్ ప్రదేశ్, శివాలిక్ శ్రేణులకు మధ్య గల 'U' ఆకారపు లోయలను 'డూన్' అని పిలుస్తారు. కింది డూన్‌లలో ఉత్తరాఖండ్‌లో లేనిది ఏది?**
    1) డెహ్రాడూన్ 2) కొట్లిడూన్
    3) పాట్లిడూన్ 4) చాఖండూన్
18. **పూర్వాంచల్ హిమాలయాల్లో ఎత్తయిన శిఖరం సారామతి (3826 మీ) కింది ఏ కొండల్లో విస్తరించింది?**
    1) నాగా కొండలు
    2) పాట్కాయ్ కొండలు
    3) మణిపూర్ కొండలు
    4) మిజోరం కొండలు
19. **కింది వాటిని జతపర్చండి?**

ఎ. గురుశిఖర్ శిఖరాగ్రం	1. లక్షద్వీపాలు
బి. దూదార్ జలపాతం	2. పశ్చిమ కనుములు
సి. థాల్ఘాట్ కనుమ	3. నర్మద నది
డి. ప్రవాళ భిత్తికలు	4. ఆరావళులు

    1) ఎ-4, బి-3, సి-2, డి-1
    2) ఎ-3, బి-4, సి-1, డి-2
    3) ఎ-1, బి-2, సి-3, డి-4
    4) ఎ-2, బి-3, సి-1, డి-4
20. **భారతదేశ జనాభా లక్షణాలు?**
    ఎ. పెద్ద పరిమాణం, నిరంతర వృద్ధి
    బి. గ్రామీణ జనాభా ప్రాబల్యం
    సి. వేగంగా తరుగుతున్న జనాభా సాంద్రత
    1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) సి
21. **ఏ రాష్ట్రాల్లో అంతర్గత నదీ రవాణా ప్రముఖ స్థానం ఆక్రమించింది?**
    1) కర్ణాటక, కేరళ, తెలంగాణ
    2) మిజోరం, మేఘాలయ, నాగాలాండ్
    3) కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు
    4) అసోం, పశ్చిమ బెంగాల్, బీహార్
22. **దక్షిణాసియాలో క్రియాశీలంగా ఉన్న ఏకైక అగ్నిపర్వతం ఉన్న 'బారెన్ దీవి' ఎక్కడ ఉంది?**
    1) లక్షదీవులు
    2) అండమాన్ నికోబార్
    3) లడఖ్ 4) జమ్ము కశ్మీర్
23. **జలపాతం, నదులను జతపర్చండి?**

ఎ. దూద్‌సాగర్	1. నర్మద
బి. కపిలధార	2. మండోవి
సి. హోగెనకల్	3. కావేరి
డి. జోగ్	4. శరావతి

    1) ఎ-4, బి-3, సి-2, డి-1
    2) ఎ-2, బి-1, సి-3, డి-4
    3) ఎ-1, బి-2, సి-3, డి-4
    4) ఎ-3, బి-4, సి-1, డి-2
24. **జతపర్చండి?**

1. జమ్ము కశ్మీర్	ఎ. దుద్వానా, నిక్కి, పుష్కం సరస్సులు
2. రాజస్థాన్	బి. పాంగాంగ్, దాల్, సుమోరి సరస్సులు
3. మణిపూర్	సి. క్రేటర్, లూనార్ సరస్సులు
4. మహారాష్ట్ర	డి. లోక్‌తక్ సరస్సు

    1) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
    2) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
    3) 1-ఎ, 2-డి, 3-సి, 4-బి
    4) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
25. **లక్షదీవులు పగడపు దీవులు (కోరల్ ఐలాండ్స్). వీటి విస్తీర్ణం ఎంత?**
    1) 130 కి.మీ^{2} 2) 120 కి.మీ^{2}
    3) 1221 కి.మీ^{2} 4) 132 కి.మీ^{2}
26. **2018, డిసెంబర్ 30న ప్రధాని మోదీ అండమాన్ నికోబార్ దీవుల్లో మూడు దీవుల పేర్లను మార్చారు. వీటిలో సరికానిది ఏది?**
    1) రాస్ దీవి- సుభాష్ చంద్రబోస్ దీవి
    2) హెవలాక్ దీవి- స్వరాజ్ దీవి
    3) నీల్ దీవి- షహీద్ దీవి
    4) సెంటినల్ దీవి- భగత్‌సింగ్ దీవి
27. **కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
    ఎ. అతిపెద్ద నేషనల్ పార్క్- హెమిస్ నేషనల్ పార్క్ (లడఖ్)
    బి. అతిచిన్న నేషనల్ పార్క్- సౌత్ బటన్ నేషనల్ పార్క్ (అండమాన్ నికోబార్)
    సి. రెండో అతిపెద్ద నేషనల్ పార్క్- డెజర్ట్ నేషనల్ పార్క్ (రాజస్థాన్)
    1) ఎ, బి 2) బి, సి
    3) ఎ, బి, సి 4) ఏదీకాదు
28. **సరికాని జతను గుర్తించండి?**
    1) ఘటప్రభ ప్రాజెక్ట్- కర్ణాటక
    2) తీస్తా ప్రాజెక్ట్- హర్యానా
    3) రామ్‌గంగ ప్రాజెక్ట్- ఉత్తరప్రదేశ్
    4) తెహ్రీ ప్రాజెక్ట్- ఉత్తరాఖండ్
29. **కింది వాటిలో దేశంలో ఆరంభం కాని నది ఏది?**
    1) రావి 2) బియాస్
    3) సట్లెజ్ 4) చీనాబ్
30. **రాజస్థాన్‌తో కూడిన ఉత్తర భారతదేశంలో మైదానాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కావడానికి కారణాలను గుర్తించండి?**
    ఎ. సముద్ర మట్టానికి తక్కువ ఎత్తులో ఉండటం
    బి. సమతలమైన ప్రాంతం కావడం, ఈ ఉష్ణోగ్రతలు రుతుపవనాలు వచ్చేవరకు కొనసాగుతాయి
    సి. ఖండాంతర్గత ప్రాంతంలో ఉండటం
    డి. మేఘరహిత వాతావరణం ఉండటం
    1) ఎ, బి 2) ఎ, బి, సి
    3) సి, డి 4) పైవన్నీ సరైనవే
31. **ప్రతిపాదన (ఏ): భారతదేశ ద్వీపకల్పంలో పడమర వైపు ప్రవహించే నదులకు డెల్టాలు లేవు**
    కారణం (ఆర్): ఈ నదులు ఎలాంటి ఒండ్రు అవక్షేపాలను మోసుకెళ్లవు
    1) ఏ, ఆర్ నిజం. ఆర్ ఏ కు సరైన వివరణ
    2) ఏ, ఆర్ నిజం. ఆర్ ఏ కు సరైన వివరణ కాదు
    3) ఏ నిజం, ఆర్ తప్పు
    4) ఏ తప్పు, ఆర్ నిజం
32. **రుతుపవనాల క్రియాశీలతను ప్రభావితం చేసే అంశాల్లో సరికానిది గుర్తించండి?**
    ఎ. ఎల్ నినో బి. లా నినో
    సి. హిందూ మహాసముద్ర ద్వీప ధ్రువ స్థితి
    1) ఎ 2) బి
    3) ఎ, బి 4) పైవన్నీ సరైనవే
33. **కాఫీ ఉత్పత్తిలో ఇచ్చిన రాష్ట్రాలను వాటి ఉత్పత్తి ఆధారంగా అరోహణ క్రమంలో రాయండి?**
    1) కేరళ>కర్ణాటక>అసోం
    2) కర్ణాటక>తమిళనాడు>కేరళ
    3) అసోం>తమిళనాడు>కేరళ
    4) కర్ణాటక>కేరళ>తమిళనాడు
34. **హిమాలయాల గురించి సరైనవి?**
    ఎ. హిమాలయాలు ఆవిర్భావ రీత్యా భూ ఉపరితలం శిలలా మారిన రూపానికి సంబంధించినవి
    బి. హి